# జీనియస్ విద్యాలయం
## 7 వ తరగతి
## తెలుగు

మార్కులు-40.

**I** కింది పేరాను చదివి సమాధానాలివ్వండి! 5x2=10

రవికి నాయనమ్మ అంటే చాలా ఇష్టం. ఆమె రవికి మంచి కథలు చెప్పేది. ఒకరోజు కరీంనగర్ నుండి వాళ్ళ చుట్టాలు వచ్చారు. శేఖర్ అంటే రవికి మంచి స్నేహం వుండేది. నాయనమ్మ పక్కన బల్ల మీద నరసింహస్వామి పటం వుండేది. ఆమె రోజు జపం చేసేది. శేఖర్, రవి కలసి కబడ్డీ, చిర్రగోనె, దాగుడుమూతలు ఆడేవారు.

1. నాయనమ్మ అంటే ఎవరికి ఇష్టం?
2. శేఖర్ ఎవరు?
3. రవికి కథలు ఎవరు చెప్పేవారు?
4. నాయనమ్మ పక్కన ఎవరి పటం వుండేది?
5. రవి, శేఖర్‌లు కలసి ఏమేం ఆటలు ఆడేవారు?

**II** కింది పదాలకు అర్థాలు రాయండి! 6x1=6

1. అంధులు = 2. స్నేహం = 3. తుంటరి = 4. జ్ఞాపకం = 5. ఆశ్రితులు = 6. జపమాల =

**III** కింది వాక్యాలను సరైన విభక్తి ప్రత్యయాలతో పూరించండి! 4x1=4

1. నాయనమ్మ ___ మందులు వేసుకోవడం చాలా అవసరమవుతుంది.
2. కోపం ___ ఇట్లా జరిగింది.
3. శేఖర్ ___ రవి ఎదురు చూశారు.
4. అందరి ___ కలసి ఆడుకో!

**IV** కింది వాక్యాల్లో క్రియను గుర్తించి పక్కన రాయండి! 4x1=4

1. రాజు ఆసుపత్రికి వెళ్ళాడు. ___
2. శ్రావ్య పుస్తకం చదివి నిద్రపోయింది. ___
3. మధు మైదానంలో పరుగెత్తుతున్నాడు. ___
4. సంతోష్ భోజనం చేసి సినిమాకు వెళ్ళాడు. ___

**V** కింది ప్రశ్నలకు జవాబులు రాయండి! 4x4=16

1. మీరు పెద్దలకు ఎటువంటి సేవలు చేస్తారో తెలపండి?
2. 'అత్యాశ అనేది మనిషి మనసుకి విషం వంటిది' దీన్ని సమర్థిస్తూ రాయండి?
3. కుటుంబంలో తాతా, నాయనమ్మ ఇట్లా అందరూ కలసి వుండాలి. ఎందుకో రాయండి?
4. రవి, శేఖర్ మంచి మిత్రులు కదా! నీకున్న మంచి మిత్రుడెవరు? ఎందుకు?